# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.

## శకుంతల దుష్యంతుడి భార్య కాదు

- బద్దిగం పాండురంగారెడ్డి

ఆవేళ ఆదివారం. అది సాయంకాలం.

బీచ్‌లో కూర్చున్నాం నేను, రాజు, గోవిందరావు, శర్మ.

అప్పుడప్పుడు వేడిగాలి, మిగతాప్పుడు చల్లగాలి వీస్తున్నాయి, జీవితంలోని కష్టసుఖాల లాగ. గాలికి సముద్రంలో లేస్తున్న అలలు బ్రతుకులోని ఒడిదుడుకులను గుర్తుకి తెస్తున్నాయి.

మేం స్నేహితులమైనా మాలో మాకు వివాదాలు, తగాదాలు లేకపోయినా మేం నలుగురం నాలుగు రకాలైన మనుషులం.

ఎవరేం చెప్పినా నమ్మి, ఆ చెప్పిన విషయం తనకు అనుకూలంగా వుంటే బాధపడే మనిషి రాజు. ఎవ్వరైనా సరే తమ ప్రభావాన్ని అతనిపై పడేయటం చాలా సులభం.

ఎవరేం చెప్పినా నమ్మినట్లు కనిపించి, చివరకు మాత్రం నాకు తోచినట్టు నడుచుకునే మనిషిని నేను. మొహంమీద నిజాన్ని నిర్భయంగా మాట్లాడుతూ, ఎవ్వరైనా ఏదైనా అనుకుంటారేమోనన్న భయం కూడా లేకుండా ప్రవర్తించే మనిషి శర్మ.





## బావుండలేదు



"మీరు పచ్చి శాకాహారి అయ్యుండి ఇలా చేయడం ఏం బావుండలేద్సార్'' ఆవేదనగా అన్నాడు ఆనందరావ్.

"ఇప్పుడు నేనేం చేశానయ్యా?'' అయోమయంగా చూశాడు అచ్యుతరావ్.

అప్పుడు ఆనందరావ్ ఇలా అన్నాడు-

"రెండు గంటల నుంచి నా మెదడు తింటున్నారుగా?''

## ఫలితం

ఇంటికొచ్చిన చుట్టంతో "ఇక్కడు న్నన్ని రోజులూ ఇది మీ ఇల్లే అనుకోండి'' అన్నాడు కుటుంబరావ్.

వెంటనే ఆ చుట్టం వంటగదివైపు తిరిగి ఇలా అరిచాడు-

"ఒసేవ్... నా మొహాన్న ఓ కప్పు కాఫీ తగలెయ్యి!''

- భానుకిరణ్
(సీతాఫల్‌మండి)



పైగా అడ్వెంచరస్ కూడాను!

పోతే, గోవిందరావు సంగతే మాకు పూర్తిగా అవగాహన కాలేదు. ఎందుకంటే, అతను నిజం చెబుతున్నాడో, అబద్ధం చెబుతున్నాడో గ్రహించటం కష్టం. మనం అబద్ధం అనుకున్నది నిజం కావచ్చును. నిజం అనుకున్నది అబద్ధమూ కావచ్చును. ఒకసారి అతను చెప్పిన విషయాన్ని ఎప్పుడైనా మళ్ళీ అడిగితే సరిగ్గా అలాగే చెప్పలేక పోయేవాడు. తడబడేవాడు.

గోవిందరావు ఏణ్ణర్థం క్రితం హైదరాబాదు నుండి బదిలీ అయి ఇక్కడికి వచ్చాడు. ఏడాది క్రితం మాకు పరిచయమయ్యాడు.

శర్మ, తను చేసిన ఎడ్వెంచర్స్ అమ్మాయిల విషయంలో కానీయండి, మరో విషయంలో కానీయండి మేం కలిసినప్పుడు చెబుతూ వుండేవాడు.

అది విని గోవిందరావు కూడా అప్పుడప్పుడు చెబుతూ వుండేవాడు. నేను, రాజు సాధారణంగా ఇలాంటి వాటి గురించి మాట్లాడే వాళ్ళం కాదు. ఏవో మామూలు విషయాలే మాట్లాడేవాళ్ళం.

గోవిందరావు మాట్లాడుతూ అన్నాడు-

"మొన్న నాల్రోజుల క్రితం పిక్చర్‌కెళ్ళాను గురూ! నేను వెళ్ళేసరికి పిక్చరు బిగినయిపోయింది. వెతుక్కుంటూ పోయి ఒక సీటులో కూర్చున్నాను. పది నిమిషాలయ్యాక చూస్తే అదే వరుసలో చివర ఒకమ్మాయి ఒక్కతే కూర్చుని వుంది.

నాకు ఆ అమ్మాయి మధ్య పది పన్నెండు సీట్లు. అన్నీ ఖాళీగానే వున్నాయి. నేను వెళ్ళి ఆ అమ్మాయి ప్రక్కసీట్లో కూర్చున్నాను.

కాసేపుండి మీద చెయ్యి వేస్తే తీసివడేసింది. కొంచెం సేపు ఊరుకుని మళ్ళీ వేసాను. ఏమీ అనలేదు. ఓహ్! భలే ఎంటర్టయినుమెంటు. ఇంటర్‌వెల్ పది పదిహేను నిముషాలుండనగా-

'రూములో ఎవరూ లేరు వస్తావా?' అన్నాను. మాట్లాడకుండా లేచి నుంచుంది.

కాని పదిగంటలకే ఆటో ఎక్కించి పంపేశాను''


"ఏం? రాత్రంతా ఉండమనలేకపోయావా?'' అడిగాను నేను.

"భలేవాడివే! బజార్రకం అనుకున్నావేమిటి? ఫ్యామిలీక్వాయను గురూ!''

"అలాగా. ఎక్కడ ఉంటుందిట?'' అడిగాడు శర్మ.

"ఎందుకు లెద్దూ ఆ వివరాల న్నీను'' నసిగాడు గోవిందరావు.

"చెప్తే ఏమవుతుంది చెప్పు?'' అన్నాడు రాజు.




"చెప్పు గురూ సస్పెన్స్‌తో చంపక'' అన్నాను నేను.

"వాళ్ళ ఇల్లు, దొండపర్తి బస్టాప్ దగ్గరట గురూ! పేరు.. శకుంతల.''

మేమంతా ఉంటున్నది మరొక వైపు కాబట్టి, దొండపర్తి బస్టాప్ వైపు ఏదో అవసరముంటేనేగాని వెళ్ళం.

మళ్ళీ గోవిందరావే అన్నాడు. "ఆ హడావిడిలో నా గదిలో బ్రా మరచిపోయింది. దాని మూల ఒక 'ఎస్' అనే అక్షరం కూడా వుంది. రేపు సాయంత్రం మీరెవరైనా వచ్చి చూసుకోండి కావలిస్తే?''

"స్స-ర్లే! మాకింకేమీ పన్లేదూ?'' అంటూ లేచాడు శర్మ.

***

ఆ మర్నాడు సోమవారం 'మిలాడి నబి' కాబట్టి మాకు ఆఫీసులు లేవు. ప్రొద్దున్న సరిగ్గా ఎనిమిదయ్యేసరికి రాజు నా గదికి వచ్చాడు. మనిషి బాగా డీలా పడ్డాడు. కారణం ఊహించలేక అడిగాను.

"ఏం రాజూ! అలా వున్నావు?'' అన్నాను.

రాజు చెప్పలేదు. బ్రతిమాలాను, బుజ్జగించాను. చివరకు-

"ప్రతి చిన్న విషయాన్ని పెద్దగా ఊహించుకుని, సమస్యగా తయారు చేసుకుని బాధపడటం నీకలవాటయింది'' అని చివాట్లు కూడా వేశాను.

రాజు నాకేసి చూడకుండా ఎటో చూస్తూ మాట్లాడాడు.

"నాల్రోజుల క్రితం నేనొక సంబంధం చూడటానికి వెళ్ళాను. ఆ అమ్మాయి నాకు నచ్చింది. నేను కూడా ఆ అమ్మాయికి నచ్చినట్లే కనిపించాను. ఆ అమ్మాయిని తప్ప మరెవరినీ చేసుకోకూడదని నిర్ణయించుకుని, మా వాళ్ళతో కూడా చెప్పేశాను విషయం. ఇప్పుడు.. ఇప్పుడు ఎంత ఘోరం జరిగిపోయిందో చూడు!''

జరిగిన ఘోరమేమిటో నాకర్థం కాలేదు. రాజు అదేమిటో చెప్తాడనే నమ్మకంతో మౌనంగానే వున్నాను.

"నిన్న బీచ్‌లో గోవిందరావు చెప్పిన సంగతి గుర్తుందిగా. వాడు చెప్పిన దానినిబట్టి ఆలోచిస్తే నేను చూసొచ్చిన అమ్మాయి వాడి గదికి వెళ్ళిన అమ్మాయి ఒక్కరే.''

ఆశ్చర్యపోయాన్నేను.

"నేను చూసిన అమ్మాయి పేరు శకుంతల. వాళ్ళ ఇల్లు కూడా దొండపర్తి బస్టాపు దగ్గరే! ఇంతకన్నా నిదర్శనాలేం కావాలి?'' అని మౌనంగా ఉండిపోయాడు రాజు.

నాకు తెలుసు- రాజయితే మౌనంగా వుండిపోయాడు కాని, అతని మనసు మౌనంగా లేదని.

"గోవిందరావు చెప్పింది నిజమేనా? నిజమైనా

కాకపోయినా ఇలాంటి విషయాలలో స్వంత పేరు, చిరునామా చెబుతారా అమ్మాయిలు? ఈ శకుంతల విషయంలో గోవిందరావు నుండి నిజాన్ని రాబట్టడమెలాగ?" రాజు మనసులోని ఆలోచనలెలా వున్నాయో నాకు తెలీదుకానీ, ఇవన్నీ ప్రస్తుతం నా మనసులోని ఆలోచనలు.

నా బుర్రకి ప్రయోజనకరమైన ఆలోచనలు తట్టవని నేననుకోని, శర్మ బుర్రంత గొప్ప బుర్ర కాదని మాత్రం ఒప్పుకోవాలి. ట్యూబ్‌లైటులాగా కొంచెం ఆలస్యంగా ప్రకాశాన్నందుకుంటూ వుంటుంది నా బుర్ర. అందుకే అన్నాను "ఈ విషయం శర్మకి చెబుదాం. వాడయితే ఏదయినా మంచి ఐడియా చెప్తాడు"

"ఇక చెప్పటానికేముంది? నా ఫేటిలా తయారయ్యాక ఎవరైతే మాత్రం ఏం చేస్తారు? నయం కదూ, పెళ్ళయ్యాక తెలీలేదు ఆ అమ్మాయి అలాంటిదని" అన్నాడు రాజు.

"అయితే అప్పుడే గోవిందరావు చెప్పినదంతా నమ్మేస్తున్నావన్న మాట"

"నమ్మక? నేను అదే అమ్మాయిని చూసివచ్చినట్లు గోవిందరావుకేమీ తెలీదుకదా? అదీగాక నా పెళ్ళి చెడగొట్టితే అతనికేం వస్తుంది?" అడిగాడు రాజు.

"అతనికి ఇందులో లాభం ఉందా లేదా అని కాదు తేలవలసింది. ఇందులో నిజానిజాలెంతవరకూ అని. ఇవాళ శకుంతలయింది. రేపు దమయంతవుతుంది. ఇది నిజమే అయితే ఫరవాలేదు. కాకపోతే మాత్రం అతను చెప్పే అబద్ధాల వలన ఎంత అనర్థం వాటిల్లుతుందో అతనికి తెలియాలి కదా. పద పోదాం!" అంటూ రాజుని తీసుకుని శర్మ గదికి వెళ్ళాను.

"ఏమిటి ప్రొద్దున్నే ఊడిపడ్డారిద్దరూ" అన్నాడు వాడు.

శర్మకి సిగరెట్ అందించి జరిగినదంతా చెప్పాను.

యాష్‌ట్రేలో సిగరెట్ పడేస్తూ అన్నాడు శర్మ-

"గోవిందరావు చెప్పేవన్నీ అబద్ధాలేమోనని మొదట్నించి నాకు అనుమానంగా వుంది. అవసరమేమీ కనిపించక అతను చెప్పిన ఒక్క కేసు గురించి కూడా సరిగ్గా ఇన్‌వెస్టిగేట్ చేయలేదు. కాని ఇప్పుడు..."

"రాజు పెళ్ళి ఆగిపోతుంటే అదేమిటో పట్టించుకోకుండా వుంటే లాభం లేదు" శర్మ ఆపుచేసిన వాక్యాన్ని నేను పూర్తిచేసాను.

"ఆ! అన్నట్టు ఆ పిల్ల బ్రా తన గదిలో మరచిపోయిందని, దానిపై ఏదో గుర్తుకూడా వుందని అతను చెప్పాడు కదా. పదండి, హోటలుకి పోయి అక్కణ్ణించలా గోవిందరావు గదికెడదాం. ఇంతవరకూ వచ్చింది కాబట్టి ఈ దెబ్బతో గోవిందరావు సంగతేదో తేలిపోవాలి" అన్నాడు శర్మ.

"అనవసరంగా ఎందుకొచ్చిన గొడవ? జరిగేదేదో జరుగుతుంది. లేనిపోని హైరానంతా దేనికి?" అన్నాడు రాజు.

"పిచ్చి వేషాలేశావంటే తన్ని మరీ తీసికెళతాను. జరిగేదేదో జరుగుతుందంటున్నావుగా. జరగనీ! నీకెందుకు భయం? లేలే" అంటూ లేచాడు శర్మ.

తప్పదనుకుంటూ లేచి నుంచున్నాడు రాజు. ముగ్గురం బైటపడ్డాం.

***

మేం వెళ్ళేసరికి గోవిందరావు గదిలోనే వున్నాడు. కాసేపు ఏవేవో మాట్లాడుకున్నాక టాపిక్ అమ్మాయిల మీదకు మళ్ళించాడు శర్మ.

గోవిందరావుని "నారీ మానస చోరా" అని పిలిచి నన్ను అతను చూడకుండా గోకాడు.

"ఆనాటి శ్రీకృష్ణపరమాత్ముడే ఈనాడు గోవిందరావుయి పుట్టాడు" ఇది నా డైలాగు.

రాజు మౌనంగా తనకేమీ పట్టనట్లుగా కూర్చున్నాడు.

మేం వెళ్ళటానికి ముందు, వెళ్ళి కూర్చున్న గంట తర్వాత గోవిందరావు మెజర్‌మెంట్స్ తీసుకోలేదు కాని, తీసుకుని వుంటే తప్పకుండా వాటిలో మంచి ప్రోగ్రెస్ కనిపించి వుండేది.

ఆనందంలో ఒళ్ళు తెలియటం లేదు గోవిందరావుకి. అలమారులోంచి ఒక రోల్డ్‌గోల్డ్ చైన్-ఆరీన్ గుర్తు లాకెట్ గలది తీసి చూపించి-

"అప్పుడు చెప్పాను చూడు మేరీ అనే అమ్మాయి గురించి, ఈ చైన్ ఆమెదే!" అన్నాడు.

డ్రాయరు సొరుగులోంచి బ్రా ఒకటి తీసి "ఇది శకుంతల ది గ్రేట్ ది. 'ఎస్' అదుగో" అంటూ చూపించాడు.


ఆ పరిసరాల్లో కత్తి ఏమీ దొరకలేదుగాని, లేకపోతే ఆ కత్తి గుచ్చినా మా రాజు మొహంలోంచి నెత్తురు వచ్చి వుండేది కాదు.

"ఇవన్నీ మేం చూస్తూంటాంగాని, కొంచెం కాఫీ పెట్టు గురూ!" అన్నాడు శర్మ.

"అలాగే! అదెంతపని" అంటూ కిచెన్‌లోకి వెళ్ళాడు గోవిందరావు.

శర్మ లేచి అలమార తలుపు తీసి దేనికోసమో వెతికాడు. అతనికి కావల్సిన వస్తువు డైరీ కవరులోంచి తీసి జేబులో పెట్టుకుని, నెమ్మదిగా అడిగాడు రాజుని-


"రాజూ! నిన్న గోవిందరావు ఏ డ్రెస్ వేసుకున్నాడో




## సామూహిక వివాహాలు

సామూహిక వివాహాలు జరగడం అనేది మామూలే. అయితే ఇటీవల ఫెరో రాజధానిలో అధికారికంగా జరిగిన సామూహిక వివాహాలకి ఓ గుర్తింపు వచ్చింది. అదేమిటంటే ఆర్థిక సమస్యల కారణంగా పెద్దల అనుమతి లేకుండా కొద్దికాలంగా పెళ్లి చేసుకోకుండానే కలసిమెలసి వుండి పిల్లల్నీ కూడా కన్నవారికి ఆ దేశ మేయర్ సమక్షంలో సామూహికంగా వివాహాలు జరిగాయట. పిల్లల్ని పక్కనే కూర్చోబెట్టుకుని పెళ్లి చేసుకుంటున్న ఆ జంటల ఆనందం వర్ణనాతీతం. అయితే మేయర్‌గారు ఈ జంటలకు హనీమూన్‌కు వెళ్ళే ఏర్పాటు కూడా ఫ్రీగా చేయడంతో పిల్లలతోపాటు హనీమూన్‌కు బయల్దేరుతున్నాయి ఈ జంటలన్నీ. అదీ సంగతి.

-శశి







## శ్వేతనాగుగా సౌందర్య

పెళ్లయిపోయాక హీరోయిన్స్‌ని ఓ పక్కకి పెట్టేస్తారు మన సినీ జనాలు. సౌందర్య నెంబర్ వన్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవలే పెళ్లి చేసుకుని ఓ ఇంటిదయిన సౌందర్య భార్యగా సెటిలవుతుండగా, సి.వి.రెడ్డి అనే ప్రొడ్యూసర్ మాత్రం మళ్ళీ ఓ తెలుగు సినిమాకి సౌందర్యని ఒప్పించాడు. 'శ్వేతనాగు' ఆ సినిమా పేరు, హీరో అబ్బాస్. వైట్ కోబ్రాతో తొలిసారిగా నిర్మిస్తున్న చిత్రం ఇది. గ్రాఫిక్స్ వర్క్స్ కూడా ఉన్నాయిందులో. ఏమయితేనేం సౌందర్య మళ్ళీ సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించినట్టే!

– శశి

గుర్తుందా?''

"ఏమో నాకేం తెలుసు?''

"ఏడవటం తెలుసా? అడిగాడు శర్మ.

"అదుగో! ఆ హేంగరుకుంది చూడు అదే'' అన్నాను నేను.

ఒకసారి కిచెన్‌కేసి తొంగిచూసి, చప్పున ప్యాంటు జేబులు వెతికాడు శర్మ. అతనికేసి కుతూహలంగా చూస్తున్న నాకు అతని కళ్ళల్లో మెరుపు కనిపించింది. హేంగరుని యధాస్థానంలో ఉంచి కూర్చున్నాడు శర్మ. నెమ్మదిగా అడిగాను నేను. "ఈ బ్రా మీద కుట్టబడిన అక్షరం కుట్టటం, సరిగ్గా రానివాళ్ళు కుట్టినట్టుగా లేదూ వంకర టింకరగా''

"ఓరి వెర్రికుట్టీ! ఈ బ్రా కొత్తగా, అసలు తొడుక్కున్నట్టుగా కూడా లేదు!'' అన్నాడు శర్మ.

నమ్మలేనట్టు చూశాడు రాజు. అందరం కాసేపు మౌనంగా కూర్చున్నాం కావాలనే. గోవిందరావు కాఫీలు తీసుకొచ్చి మాకిచ్చి, తనుకూడా తీసుకున్నాడు. నేను, రాజు సిప్ చేసాం. గోవిందరావు తాగుతున్నాడు. శర్మ.. తన కప్పూ, సాసరూ సడన్‌గా గోవిందరావు మీదకు విసిరికొట్టాడు.

నేనాశ్చర్యపోయాను. గోవిందరావు సంగతి సరేసరి. రాజుకి గుండె కొట్టుకోవటం మానేసి వుంటుంది. ఉలుకు పలుకు లేకుండా గోవిందరావు మీద విరుచుకుపడి, కాలరు పట్టుకుని, కుర్చీలోంచి లేపి నుంచోబెట్టాడు శర్మ. గోవిందరావుకి ఈ హఠాత్పరిణామానికి కారణం తెలియటం లేదు.

"నిజం చెప్పు! శకుంతల, మేరీ, పద్మజ- వీళ్ళంతా నిజంగా నీదగ్గరకొచ్చారా?''

"ఆ! వచ్చారు. నీకెందుకు?'' పట్టు వదిలించుకుందామని వ్యర్థప్రయత్నం చేస్తూ అడిగాడు గోవిందరావు.

"నాకు కావాలి! ఈ క్షణం నుంచీ నీ ఇష్టం వచ్చినట్టు అబద్ధాలు చెప్పటానికి వీల్లేదు'' పట్టు సడలించకుండా అన్నాడు శర్మ.

"నీ ధోరణి నాకర్థం కావటం లేదు''

"మేరీ వదలి వెళ్ళిందని మా అందరికీ చూపించిన చైన్ నువ్వు నెలరోజుల క్రితం ఉమాగోల్డ్ కవరింగ్స్‌లో కొనలేదూ! శకుంతల మరచిపోయిందని చెప్పిన బ్రా నిన్న సాయంత్రం బీచ్ నుంచి వస్తూ కొన్నావు కదూ! దానిపై నానా అవస్థపడి నువ్వే ఆ అక్షరం కుట్టావు కదూ!''

గోవిందరావు మాట్లాడలేదం. కాదు, మాట్లాడలేక పోయాడు. రాజు కళ్ళల్లో మళ్ళీ జీవం కనిపించసాగింది. నేను కుతూహలంగా చూస్తున్నాను.

"కోపంలో నాలుగు తగలనీయకుండా నిజం ఒప్పుకో!'' అంటూ గోవిందరావుని వదిలేసి, జేబులోంచి రెండు కాగితాలు తీసి నాకొకటి, రాజుకొకటి చూపించాడు శర్మ. అవి బిల్స్!

ఒకటి- ఉమాగోల్డ్ కవరింగ్స్‌లో చైన్. రెండు- ఫాన్సీ కార్నర్‌లో బ్రా.

గోవిందరావు మాకు మొహం చూపించలేకపోయాడు.

"చూడు గోవిందరావ్! నేను అమ్మాయిలతో తిరుగుతాను. అమ్మాయిలు నేనంటే పడిచస్తారు- అని నువ్వు చెప్పుకోవటం వలన నీకొచ్చే ప్రయోజనమేమిటో తెలీదు. ఇలా ఒకసారి చూసి చెప్పు! కేవలం సరదా కోసం, కాకపోతే గొప్ప కోసం ఈ అబద్ధాలు చెప్పావుకదూ!'' అంటూ గోవిందరావుకేసి చూశాడు శర్మ. అవునన్నట్లుగా తల పైకీ క్రిందకీ ఆడించాడు గోవిందరావు.

"ఈ క్షణంలో నీమీద నాకు జాలి వుంది. కాని సూడో స్టేటస్ కోసం నువ్వు చెప్పిన అబద్ధం వలన మన రాజు పెళ్ళి ఆగిపోయి వుండేది తెలుసా?''

గోవిందరావు కళ్ళలో నిజంగా ఆశ్చర్యం తప్ప మరేమీ లేదు.

"ఒక్కొక్కసారి [illegible], సరదాకో చెప్పిన అబద్ధం మరొకరి జీవితాన్ని ఎంతగా దెబ్బ తీస్తుందో మనం ఊహించలేం. ఊహిస్తే అలా చెప్పం. వారం రోజుల క్రితం దొండపర్తి బస్టాపు దగ్గరే వున్న ఇంటికి పెళ్ళిచూపులకి వెళ్ళి, అమ్మాయిని చూసి బాగుందనుకున్నాడట రాజు. ఆ పిల్ల పేరు శకుంతలే!''

గోవిందరావు మనసులోని సంచలనం స్పష్టంగా మొహంలో కనిపించింది. "రాజూ! నిజంగా శకుంతలెవరో నాకు తెలీదు. అసలు శంకుంతలనే అమ్మాయి దొండపర్తి బస్టాపు దగ్గరుంటుందని కూడా తెలీదు. మీరంతా పేరు, చిరునామా చెప్పమని ఒత్తిడి చేస్తే ఏదో నోటికొచ్చింది వాగేశాను. అంతేగాని నాకేమీ తెలీదు. రాజూ! నువ్వా అమ్మాయిని చేసుకోవటం మానవద్దు'' ప్రాధేయపూర్వకంగా అన్నాడు.

"ఎందుకు మానేస్తాను, నిజం తెలిశాక'' అన్నాడు రాజు.

శర్మ నవ్వుతూ అడిగాడు "ఆ, ఇప్పుడు చెప్పు గోవిందరావు. శకుంతల ఎవరు?''

"శకుంతల దుష్యంతుడి భార్య. అంతకన్నా నాకేమీ తెలీదు'' చెప్పాడు గోవిందరావు బుద్ధిమంతుడైపోయి.

"నోనో! శకుంతల దుష్యంతుడి భార్యకాదు. మన రాజుగాడి(ద)కి కాబోయే భార్య'' అన్నాను నేను.

★

